# అనుపాతము

మదన్‌లాల్ ఒక ఇంటిని నిర్మించాలనుకున్నాడు. అందుకని ఒక మేస్త్రికి ఈ పనిని అప్పగించాడు. మేస్త్రి దగ్గర ఒక కుర్రవాడు ఉన్నాడు. అతని పేరు ధన్‌రామ్ అతను పనిలో సహాయం చేస్తుండేవాడు.

ధనరామ్ ఇంటి పనుల కోసం మాల్ (సిమెంటు, ఇసుక) తయారు చేయండి



సరే సరే కాని ఎంత సిమెంటు, ఇసుక తీసుకోవాలి.



ఒక బస్తా సిమెంట్ 8 బస్తాల ఇసుక తీసుకోవాలి.

సరే! తయారు చేస్తాను.

కొన్ని రోజుల తర్వాత ఇంటికి ప్లాస్టింగ్ చేయవలసి వచ్చింది. ఇపుడు మేస్త్రికి ప్లాస్టింగు కోసం మాల్ (సిమెంటు, ఇసుక) అవసరం

ధనరామ్ ప్లాస్టింగు కోసం మాల్ తయారు చేయండి.

మేస్త్రి నాకు ముందుగానే చెప్పారు. మాల్ తయారీకి ఒకబస్తా సిమెంటు మరియు 8 బస్తాలు ఇసుక అవుతుంది.



సరే సార్ నేను ఇప్పుడు తయారు చేస్తాను.



ధనరామ్ మాల్‌ను తయారు చేసి, మేస్త్రికి ఇస్తాడు. మరియు ఇంటికి ప్లాస్టింగ్ చేస్తుంటాడు. కాని ప్లాస్టింగ్ చేసేటపుడు మేస్త్రి మనసులో అనుకున్నాడు. ధనరామ్ ఏదో పొరపాటు చేశాడు అని

నీవు ఈ మాల్ ను ఎలా తయారు చేశావు?

నీవు సిమెంట్ మరియు ఇసుక ఏ అనుపాతంలో తీసుకున్నావు?

ఇప్పుడు చెప్పు నీవు ప్లాస్టింగు కోసం ఎంత అనుపాతం తీసుకున్నావు

ఈ అనుపాతం అంటే ఏమిటి?

సార్ మీరు ఏ విధంగా చెప్పారో అలాగే నేను తయారు చేశాను ఏమయింది?

చూడండి ధనరామ్ కట్టడానికి ఉపయోగించే మాల్‌లో ప్లాస్టింగ్ మాల్‌లో సిమెంట్ మరియు ఇసుక అనుపాతం ఈ రెండింటిలో తేడా ఏమిటి? ఒకవేళ ఏదైనా తేడా జరిగితే ఇల్లు కట్టడానికి ముందే పడిపోతుంది. అందుకని మీరు ఈ అనుపాతాన్ని సరిగాఅర్థం చేసుకుంటే నీవు ఒక మంచి ధృఢమైన ఇల్లు తయారు చేయవచ్చు.

కట్టటానికి మాల్ అనుపాతం = సిమెంట్, ఇసుక

= 1:8

నేనైతే అదే అనుపాతాన్ని తీసుకున్నాను. మీరు ఏదైతే ముందు చెప్పారో

ప్లాస్టింగ్ మాల్ అనుపాతం = సిమెంట్ : ఇసుక

= 1:8.

మీకు మీ దైనందిన జీవితంలో అనుపాతం చాలా ముఖ్యమైనది. రండీ!

ఇది మీ జీవితంలో ఏవిధంగా ఉపయోగపడుతుందో ఉదాహరణతో చేయటానికి ప్రయత్నిద్దాం.

- ఇడ్లి తయారు చేయటానికి బియ్యం మరియు మినపప్పు సరైనది. ఇడ్లీ సరిగా తయారవుతుంది. ఇందులో బియ్యం మరియు మినపప్పు యొక్క అనుపాతం 3:1గా ఉండాలి. దీని అర్థం ఇడ్లీ పిండి తయారు చేయటానికి 3 కప్పుల బియ్యం మరియు 1 కప్పు మినపప్పు, ఈ ప్రకారంగా అనుపాతాన్ని తీసుకోవాలి.

* మంచి నీటిలో 5 చెంచాల సెర్ల్యాక్ పౌడర్ కలిపి చిన్న పిల్లలకు తినటానికి ఇస్తారు. (ప్యాకెట్ పై దీన్ని తయారు చేయటానికి సూచనలు ఇస్తారు)



కాని మీరు ఒకవేళ 3 చెంచాలు మాత్రమే తయారు చేయాల్సి వుంటే మీరు ఎన్ని మిల్లీలీటర్ల నీటిని ఉపయోగిస్తారు? దీనిపై చర్చించండి.



అన్నం తయారు చేయటానికి బియ్యం మరియు నీళ్ళ యొక్క అనుపాతం ఏ విధంగా తీసుకోవాలి? మీ అనుపాతంలో తేడజరిగితే ఏమై ఉంటుంది? దీనిపై మీరు చర్చించండి. దీనికోసం మీ ఇంట్లో నష్టం జరగటానికి ఒప్పుకుంటారా?



ఇంట్లో ఓ.ఆర్.ఎస్ తయారు చేయటానికి నీళ్ళు, ఉప్పు మరియు చక్కర యొక్క అనుపాతం ఎంతలో వుండవచ్చు.

